# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 1 జూలై 2024 | పేజీలు 8




మల్లంపేట్ మాదాసు కాలనీలో ఐదంస్తుల అక్రమ నిర్మాణం..


- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పెన్ పవర్ ప్రతినిధితో బీజేపీ నాయకులు వెల్లడి..
- దుండిగల్ మున్సిపల్ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని స్థానికుల విజ్ఞప్తి..
- మల్లంపేట్ మాదాసు కాలనీలో అక్రమ కట్టడాల్లో యధేచ్చగా పనులు..
- పత్రికల్లో వచ్చినా పట్టించుకోని మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల..
- చైర్మన్ వార్డు 25, సాయిబాలజీలో అక్రమ షెడ్డుపై చర్యలు పెండింగ్..!

# మల్లంపేట్‌లో ఒప్పంద..!
# అక్రమ నిర్మాణాలు..!

## ఐదంస్తులు నిర్మించాక..! నోటీసుల డ్రామా..!
## శనివారం నోటీసులు..! ఆదివారం పనులు..!

- మున్సిపల్ అధికారుల హాస్యాస్పద విధులు.. ఐదంస్తులు నిర్మించాక నోటీసులు..
- ముడుపులకు అలవాటుపడి అక్రమ కట్టడాలే లక్ష్యంగా..! బరితెగించి విధుల నిర్వహణ..
- బీజేపీ నాయకులు ఫిర్యాదు చేసినా లెక్కపెట్టని మున్సిపల్ అధికారులు..

ఐదంస్తుల అక్రమ నిర్మాణంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు..



Dundigal Municipality

Complaints Status

GrievanceID : 622265
Date : 27-06-2024 22:51:39
Address : sy no 272,#88,89, mallampet,dundigal mandal
Subject : Unauthorised Construction (Buildings & Municipal Places)
Description : Construction without any permissions on 500 Sq yd land of "Praneeth group" at Survey No. 272, Plot No. 88,89 Mallampeta, partial demolitions on 13th June. Applled for permits after completion of construction. Cooperating Dundigal Municipality.The construction without permits should be demolished immediately as per Section 178(2) of the Telangana Municipal Act 2019.
Status : Pending for Approval



అకుల సతీష్.. నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు..




మల్లంపేట్ మాదాసు కాలనీలో ఓ మార్వాడి అక్రమ నిర్మాణం..

**మాధవ్ పత్తి..మేడ్చల్ జిల్లా బ్యూరో,పెన్ పవర్, జూన్ 30:**

ఎవరిని ఉద్ధరించడానికి..!మున్సిపల్ అధికారుల విధులు..! అక్రమార్కులకు నోటీసులు ఇచ్చిన ఐదు నిమిషాల్లోనే పనులు యధావిధిగా కొనసాగటం అంటే..! అధికారులతో ఒప్పంద నిర్మాణాలు కాకపోతే ఏమంటారో..? మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ సమాధానం చెబుతారా..? టౌన్‌ప్లానింగ్ సంజునా బదులిస్తారా..? ఫోన్‌లు చేస్తే ఎత్తరు..! జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు, బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారు..! జిల్లా కలెక్టర్, లోకల్‌బాడి అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం.. అక్రమ నిర్మాణాల దందాలో ఉన్నతాధికారుల హస్తం ఉందా..? స్థానిక అధికారులు ప్రమేయం మాత్రమేనా..? ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రజలకు, ప్రశ్నించే వారికీ జవాబుదారీగా ఉండాలి కానీ..! నోటీసులిస్తే చర్యలు తీసుకున్నట్టేనా..? ఐదంస్తులు నిర్మించే వరకు నోటీసులు ఎందుకు ఇవ్వలేదు..? బేరం కుదుర్చుకోవడం కాకపోతే ఏమంటారు..? శనివారం నోటీసులు ఇచ్చిన 5 నిమిషాల్లో యధావిధిగా పనులు..! ఆదివారం యధేచ్చగా స్లాబ్ నిర్మాణం.. అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారా..? లేకపోతే అక్రమ నిర్మాణాల దందా చేస్తున్నారా..? దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ మాదాసు రామచంద్ర కాలనీలో అక్రమ నిర్మాణాలపై అధికారుల టక్కుటమారాలు..

-2లో

# హైదరాబాద్‌లో భారీ వర్షం... జీహెచ్‌ఎంసీ హెచ్చరికలు జారీ



హైదరాబాద్ పెన్ పవర్:భాగ్యనగరంలో ఒక్కసారిగా భారీ వర్షం పడుతోంది. ( ఆదివారం) మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృత్తమే భారీ వాన కురుస్తోంది. నగరంలోని కూకట్‌పల్లి, ముసాపేట్, సనత్ నగర్, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, ఫిలింనగర్‌లో భారీ వర్షం పడుతోంది.

-3లో

## తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో
# డీఎస్ పాత్ర మరవలేనిది

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ పీసీసీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ పాత్ర ఎనలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబానికి డీఎస్ ఆత్మీయుడిగా

-3లో



# మల్లంపేట్‌లో ఒప్పంద..! అక్రమ నిర్మాణాలు..!















మాదాసు కాలనీలో ఒకే చోట రెండు అక్రమ నిర్మాణాలు.. ఒకదానికి మాత్రమే శనివారం నోటీసు..




మల్లంపేట్ సాయిబాలాజీలో అక్రమ షెడ్డుపై చర్యలు శూన్యం..

**ఏదిఏమైనప్పటికీ దుండిగల్ మున్సిపల్ పరిధిలోని అక్రమ కట్టడాలపై పత్రికల్లో వార్తా కథనాలు వచ్చినా..! చర్యల్లేవంటే అక్రమ నిర్మాణాల వ్యవహారం ఉన్నతాధికారులతోనే కొనసాగుతోందని స్పష్టమవుతుంది.. మరోవైపు నోటీసుల డ్రామాతో కాలయాపన చేస్తూ..! అక్రమార్కులకు బహిరంగంగానే సహకరిస్తున్నారు.. ఐదంస్తులు నిర్మించే వరకు మున్సిపల్ అధికారులు ఫీల్డ్‌లో తిరగడం లేరా..? చైన్‌మెన్ నిత్య మల్లంపేట్‌లోనే అణువణువునా జల్లెడ పడుతూనే ఉన్నప్పటికీ.. ఐదంస్తులు, నాలుగంతస్తులు, మూడంతస్తులు ఎలా నిర్మిస్తున్నారు..? కమిషనర్, టిపిఎస్ ప్రశ్నించే మీడియా ఫోన్‌లు అంటేనే జంకుతున్నారు.. అధికారులకు తెలియకుండా అక్రమ నిర్మాణాలు సాధ్యమేనా..? ఫోన్ చేస్తే భయమెందుకు.. ఫోన్‌లో సమాధానం ఇవ్వొచ్చుకదా.. ఇప్పటికైనా దుండిగల్ మున్సిపల్‌పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..**


-

**మొదటి పేజి తరువాయి**

దుండిగల్ మున్సిపల్ అధికారుల ఒప్పంద అక్రమ నిర్మాణాలు హద్దులు దాటుతున్నాయి.. నిన్న (శనివారం) నోటీసులు ఇచ్చే క్రమంలో, స్లాబ్ నిర్మాణానికి శరవేగంగా పనులు.. పనులు నిలిపివేశామని చైన్‌మెన్ సతీష్ చెప్పిన "5 నిమిషాల్లోనే యధావిధిగా పనులు ప్రారంభం..!" ఇలా పనులు చేపట్టారని "కమిషనర్ సత్యనారాయణ" టిపిఎస్ సంజునా, చైన్‌మెన్ సతీష్ లకు ఆధారాలతో సమాచారం చేరవేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేరు.. మల్లంపేట్ 23వ వార్డులో, కౌన్సిలర్ మాదాసు వెంకన్న రోడ్డుకు అడ్డంగా గేటు నిర్మాణంతో పాటు..! 23వ వార్డులోని భారీ నిర్మాణాలకు దుండిగల్ మున్సిపల్ అధికారులు బహిరంగంగానే సహకరిస్తున్నారని స్పష్టమవుతుంది.. వార్తలు వచ్చినా పట్టించుకోకుండా బరితెగించి విధులు నిర్వర్తిస్తున్నారు.. దున్నపోతు మీద వర్షంపడిన చందంగా వ్యవహరిస్తున్న వైనంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

## ఆ బీఆర్ఎస్ కౌన్సిలర్ వార్డులోనే చర్యలు ఉండవట..!

దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ 23వ వార్డులో అక్రమ నిర్మాణాలు జోరందుకుంటున్నాయి.. అధికారుల సహకారం, అక్రమార్కుల బరితెగింపుతో రోడ్డుకు అడ్డంగా కౌన్సిలర్ గేటు నిర్మాణంపై ఏడాదిన్నరగా చర్యలు పెండింగ్‌లో ఉన్నాయి.. బీఆర్ఎస్ కౌన్సిలర్‌లకు, కమిషనర్ కల్వకుంట్ల చర్యలకు మినహాయింపు ఇస్తున్నారని బీజేపీ నాయకుడు నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్ ఆరోపించారు.. అందుకే 23 వార్డులోని మాదాసు రామచంద్ర కాలనీలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపట్టినా చర్యలు తీసుకోవడం లేదని సతీష్ విమర్శించారు.. శనివారం మున్సిపల్ చైన్‌మెన్ సతీష్, నోటీసు అందజేసి పనులు నిలిపివేసిన 5 నిమిషాల్లోనే యధావిధిగా పనులు చేపట్టారని ఆధారాలు పంపించిన్నపటికీ ఎలాంటి చర్యల్లేవు.. అధికారులు, అక్రమార్కులు నోటీసులు అంటే చిత్తుకాగింలా భావిస్తున్నారని ఆయన విమర్శిస్తున్నారు.. పత్రికల్లో రాస్తే ఇబ్బంది అవుతుందని, ముందస్తుగా ఓ నోటీసు అందజేసి చేతులు దులుపుకుంటున్నారు.. అక్రమ కట్టడాలను కాపాడేందుకే, ఇప్పటికీ మల్లంపేట్ యువరాజు ఆదేశాలనే అనుసరిస్యున్న మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది.. అంటూ సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..



రూ.7.5 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్డుపై అడ్డంగా కౌన్సిలర్ గేటు నిర్మాణం..

## అక్రమ నిర్మాణాలపై, ఆన్‌లైన్‌లో ఫిర్యాదు..

మల్లంపేట్ 23వ వార్డు మాదాసు రామచంద్ర కాలనీలో అక్రమ కట్టడాలకు అధికారులు బరితెగించి సహకరిస్తున్నారని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ ఆరోపించారు..సదరు నిర్మాణాలపై ఆన్‌లైన్‌లో ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు.. ఐదంస్తులు నిర్మించేవరకు చూసీ చూడనట్లు వ్యవహరించి..! ఇప్పుడు నోటీసుల డ్రామాతో అక్రమ కట్టడానికి మరింత సహకరించడం అధికారుల అవినీతికి నిదర్శనమని అన్నారు.. అక్రమ నిర్మాణం ఏదైనా ప్రారంభం నుండి అక్రమార్కులతో చేతులు కలిపి చర్యలు తీసుకోకుండా అండగా ఉండటం అలవర్చుకున్నారు.. ఎవరైనా ప్రశ్నించినా, పత్రికల్లో వచ్చినా, వెంటనే వెళ్ళి నోటీసులు అందజేయడం అధికారుల బాధ్యతా రహిత విధులకు నిదర్శనం.. ఈ విషయంలో లోకల్‌బాడి అదనపు కలెక్టర్ సైలెంట్‌గా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది..

## పాఠశాల సీజ్ చేశారు సరే..! టౌన్‌ప్లానింగ్ చర్యలు లేనట్టేనా..!

మల్లంపేట్ సాయిబాలాజీలోని భారీ అక్రమ షెడ్డు విషయంలో మున్సిపల్ అధికారులకు ఏమేరకు ముడుపులు ముట్టాయో కానీ..! చర్యలు మాత్రం తీసుకోవడం లేరు.. సుమారు 17 సంవత్సరాలక్రితం నిర్మించిన, దృఢత్వం కోల్పోయిన పిల్లర్‌లపై కమర్షియల్ షెడ్డు నిర్మించారు.. గత ఏప్రిల్ 23న కూల్చివేతలకు వెళ్ళిన టౌన్‌ప్లానింగ్ అధికారులు..! రెండు కమర్షియల్ షెట్టర్‌లు కూల్చివేయగానే, బెదిరించారో..! బేరం కుదుర్చుకున్నారో కానీ..! ఒక్క ఫోన్ కాల్‌తో చర్యలు నిలిపివేశారు..సదరు అక్రమ నిర్మాణాన్ని ఓ అనుమతులు లేని పాఠశాలకి అద్దెకు ఇచ్చారు.. పెన్ పవర్ దినపత్రికలో "అక్రమ నిర్మాణంలో..! అనుమతుల్లేని పాఠశాల" అన్న శీర్షికతో వార్తను ప్రచురించగా..! విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలను సీజ్ చేశారు కానీ..! దుండిగల్ మున్సిపల్ అధికారులు మాత్రం, ఏం తీసుకున్నారో కానీ..! చర్యలు మాత్రం తీసుకోకుండా సహకరిస్తున్నారు..



మాదాసు కాలనీలో చర్యలు తీసుకోని, అక్రమ నిర్మాణం..

